**'కల్ధౌతా సెంటర్' అంటే అర్థమేమిటి? రసికరాజుకూ కల్ధౌతా సెంటర్‌కూ మధ్య నున్న అంతరార్థమేమిటి?**

ప్రభుత్వంవారి డిగ్రీ కళాశాలలో నేనొక తెలుగు లెక్చరర్ని. ఈ పట్టణానికి బదిలీఅయి సరిగ్గా ఈ రోజుకి వారం. ఈ అభాగ్యుడిమీద భాగ్యనగరంలో ఎవరికి ఎందుకు ఎప్పుడు ఎలా కోపం వచ్చిందో చెప్పలేనుగానీ, అధికారులూ అనధికారులూ రెండు ఉజ్జీలుగా ఆడుకొంటున్న బదిలీల బిళ్ళంగోడిలో నేనొక బిళ్ళనయిపోయాను.

అయితేనేమి ! అన్నీ మన మంచికే అనుకునే స్వభావం నాది. పెగా కడగండ్ల మున్నీటిలో కాసిని ముత్యాలు ఏరుకోవడానికి అలవాటుపడి పోయిన వాడిని. దానాదీనా ఈ బదిలీల పరంపర నా పాలిటి వరం అయి కూర్చుంది.

"వివిధ పట్టణాలలో వీధులపేర్లు" అనేది నా పరిశోధనాంశం. అంటే రాస్తాలకీ చౌరాస్తాలకీ పెట్టిన పేర్లని చారిత్రకంగా, రాజకీయంగా, భాషాపరంగా— మరింకా— సాహిత్యపరంగా పరిశీలించి— పరిశోధించి వాటి స్వరూప స్వభావాలను ఆవిష్కరించ డమూ, ఆ రకంగా ఇటు భాషాసేవ, అటు దేశసేవ చెయ్యటమూ నా పరిశోధనకి లక్ష్యం. మరింక ఈ బదిలీల పరంపర నా కెంతగా ఉపకరిస్తుందో మీరే ఊహించు కోండి.

ఈ పట్టణానికి వచ్చిన మొట్టమొదటి రోజే నా పరిశోధన ప్రారంభం అయింది. ఆ రోజున నేనెక్కిన సిటీ బస్సు ఒక సెంటరులోకి వచ్చి ఆగేసరికి- "కల్ధవుతా సెంటర్ - కల్ధవుతా సెంటర్" - అని కండక్టరో, క్లీనరోగాని గట్టిగా అరవటం జరిగింది. అది నా చెవికి చాలా కొత్తగా వినిపించింది. అర్థం మాట దేవుడెరుగు- అసలు ఆ శబ్దం ఏమిటో కూడా నాకు స్పష్టంగా తెలిసింది కాదు. తేల్చేసుకోవా లనుకున్నాను. ఆ సెంటర్‌లోనే దిగేశాను.

ఎదురుగుండా ఉన్న కిళ్ళీ కొట్టుకువెళ్ళి బీడా కట్టమని, అతడు కడుతూండగా కబుర్ల లోకి దింపాను. ఇక్కడికి ఒక అర ఫర్లాంగు దూరంలో కల్ధవుతా ఆశ్రమం ఉందనీ. అందుకని ఈ సెంటరుకి ఆ పేరు వచ్చిందనీ అతను చెప్పాడు. బీడా బిగించి ఆ ఆశ్రమాన్ని వెతుక్కుంటూ బయల్దేరాను.

సిమెంటుచేసిన పిట్టగోడ, దానిమీదుగా మామిడితోపు. ఆ మధ్యలో ఒక పెద్ద భవనం కనిపించాయి. చూస్తూనే నడుస్తున్నాను. నేను నడుస్తున్న రోడ్డు ఆశ్రమంలోకి పోతోంది. ఒక పెద్ద గేటు. ఆ గేటుమీద ఆర్చి. ఆ ఆర్చిమీద అక్షరాలు. "కలదౌత ఆశ్రమం." ఈ రెండు పదాలకీ మధ్యలో ఒక పద్మమూ దానిలో నుంచి ఓంకారమూను. కలదౌతం అంటే బంగారమనో, వెండిఅనో అర్థంఐవుండాలి. దానిదేముంది ఇంటికి పోయాక నిఘంటువులు వెతుక్కోవచ్చు. ముందసలు ఈ ఆశ్రమం ఏమిటో ఇక్కడ స్వామీజీ ఎవరో తెలుసుకోవాలి— అనుకుంటూ లోపలికి ప్రవేశించాను.


గున్నమావి చెట్టుకింద సిమెంటు అరుగుమీద స్వామీజీ కనిపించారు. పాము కోళ్ళు, ఖద్దరు కాషాయం, చిరుబొజ్జ మీద చేతులు. వాటిని తాకుతూ నెరసిన గడ్డం. అరమోడ్పు కన్నులు. ధ్యానంలో తేజో మూర్తి. సాష్టాంగ పడిపోయాను. వారికాళ్ళు ఒక్కసారిగా వెనక్కితగ్గాయి.

"లెగండి! లెగండి! ఇదేటిది నాకు మొక్కుతారు?"

స్వాముల వారు దేవభాషలో దీవిస్తారను కుంటే ఇదేమిటి ఈ భాష? ఆశ్చర్యపోతూ లేచాను. ఆయన చాలా ఇబ్బందిపడిపోతూ చెప్పారు.

అసలుస్వాములవారు ఈయన కాదుట. లోపల ఉన్నారుట. ఈయన వారిభక్తుడూ, సేవకుడూ మాత్రమేనట. ఎరిగిన వాళ్ళయితే సుబ్బాజీ అనీ. ఎరగనివాళ్ళయితే చినస్వామి అనీ, తనని పిలుస్తుంటారుట. అసలు స్వాములవారి పేరు కలదౌత స్వామీజీ అనిట, వారి దర్శనం అందరికీ అన్నివేళలా అనుగ్రహింపబడదుట.

అన్నీ విన్నాను. అరుగుమీద ఆయన సరసనే చతికిలబడ్డాను. నా పదవీ పరిశోధనా వివరించాను. అసలు స్వాముల వారితో చెప్పి స్పెషలు దర్శనం ఏర్పాటు చెయ్యమని ప్రాధేయపడ్డాను. సరేనంటూ లేచాడు. పాదాభివందనానికి ఫలితం దక్కిందిలే అనుకుంటూ వెంబడించాను.



# కల్పవృతా సెంటర్

'బీయార్



"ఇతరులు లోనికి రాకూడదు" తలుపు మీది రాత నన్ను ఆపేసింది. సుబ్బాజీ తలు[illegible] తోసుకొని లోపలికి వెళ్లాడు. ఇదేదో ధనవంతుల దర్బారులాగా వుందిగానీ ఆశ్రమంలాగా కనబడటంలేదు. కలదౌత ఆశ్రమం. సుబ్బాజీ. కలదౌత స్వామీజీ. అంతా గమ్మత్తుగా వుంది. కొంపదీసి దొంగసాములు కాదుగదా! ఛీ-ఛీ- ఇవేం ఆలోచనలు. శాంతంపాపం! శాంతం పాపం. లెంపలు వేసుకోబో[illegible] ఆగిపోయాను [illegible]కోళ్ళచప్పుడు [illegible]పిస్తోంది, సర్దుకుని దోసిలిపట్టి నిలబడ్డాను

అరుగో స్వామీజీ. కలధౌత స్వామీజీ. ఆజానుబాహు విగ్రహం. నఖశిఖ పర్యంతమూ సిల్కు కాషాయం. బవిరిగడ్డం. నొసలూ- కళ్ళూ- ముక్కూ- అంతే. ఇంకేమీ కనిపించటంలేదు. అబ్బ- అదేమిటి. అసహ్యంగా ఆ మచ్చలు ముఖం మీద! నమస్కారం పెట్టేలోగానే స్వామీజీ వెనుదిరిగి వెళ్ళిపోయారు. సుబ్బాజీ ఇవతలికి వచ్చి తలుపు దగ్గరికి లాగేశాడు.

వచ్చి వచ్చి మళ్ళీ అదే అరుగు మీద కూర్చున్నాం. దర్శనం ఇప్పించినందుకు ధన్యవాదాలు చెప్పాను. స్వాములవారి మొహంమీద మచ్చలేమిటో తెలుసుకోవాలనిపించింది. కానీ అది నా పరిశోధనా పరిధిలోకి రాదుగదా! అయినా వుండబట్టలేక అడిగేశాను.

వీరు సన్యాసాన్ని స్వీకరించిన తొలినాళ్ళలో సాధనావస్థలో ఉండగా ఒక రోజున, అగరు వత్తులు, కట్ట కట్టవలంగా వెలిగించి, చెరి సగంచేసి చెరో చేత్తోనూ పట్టుకుని, శంకరా! శంకరా! అంటూ ముఖమంతా వాతలు పెట్టేసుకున్నారట. ఆనాటి నుంచీ వీరికి పార్థివ శరీరంమీద అభిమానమయితే పూర్తిగా చచ్చిపోయిందిటగానీ, ముఖం మీద మచ్చలు మాత్రం అల్లాగే ఉండిపోయాయిట. ఆశ్చర్యపోతూనె మరికొన్ని వివరాలు అడిగాను.

పూర్వాశ్రమంలో ఈ స్వాములవారు ఎవరో ఏమిటో ఆ చరిత్ర కావాలన్నాను. వీరు సన్యాసాన్ని స్వీకరించి ఎంతకాలం అయిందో చెప్పమన్నాను. అందుకు ప్రత్యేకమయిన కారణాలు ఏమయినా వుంటే తెలియజెయ్యమన్నాను. ఫోటో లేమన్నా వుంటే యియ్యమన్నాను. అన్నింటికీ సమాధానంగా వేదాంత సారాన్ని వొలికిస్తూ ఒక చిన్న నవ్వు విసిరేసి "ఈ పట్టణంలో ఫలానాచోట కవిరాజుగారున్నారు-వారిని అడిగితే అన్నీ తెలుస్తాయి నాయనా!" అనేసి ఆ సుబ్బాజీ ఆ బంగ్లా వెనక్కి వేగంగా వెళ్ళిపోయాడు.

ఇంటికి రాగానే శ. ర. తీశాను. కలధౌతం అంటే ఏమిటో చూశాను. వెండి, బంగారం- రెండు అర్థాలూ వున్నాయి. అమ్మయ్య అనుకున్నాను. ఆ పేరుకీ, ఆ స్వామీజీకి సంబంధం ఏమిటో అంతు చిక్కలేదు. పరిపరివిధాల ఆలోచించాను. కవిరాజుగారు ఏమి చెబుతారో! ఆయన ఎలా వుంటారో!

మర్నాటి ఉదయాన్నే కవిరాజుగారిని కలుసుకున్నాను.

"అబ్బాయ్! నువ్వేదో పరిశోధనా, గిరిశోధనా అంటున్నావుకాబట్టి చెబుతున్నాను. పైగా సూర్యోదయాత్ ప్రాక్- అసత్యం చెప్పకూడదని నాకో నియమంఏడిసింది."

"అయ! అటుపైన....?"

"నిజం చెప్పను. కవినిగదా! - ఇంత కాలంగా చూస్తున్నాను ఎవడికీ పట్టలేదు ఈ పేరుని గురించి. ఇన్నాళ్ళకి నువ్వొకడివి దొరికావు. విను -" అని ప్రారంభించారు.

"ఇప్పటికిరమారమిముప్ఫయి సంవత్సరాల క్రితంమాట. మా పల్లెటూరు పట్టణం పొంగుల్ని అప్పుడప్పుడే సంతరించుకుంటున్న రోజులవి. డాబామీద పడక కుర్చీలో రసికరాజు ఠీవిగా కూర్చున్నాడు. కింద కూర్చున్న సుబ్బడు సుతారంగా ఆయనగారి కాళ్ళు పడుతున్నాడు.

"ఒరేయ్! సుబ్బడూ! ఆకాశంలో సూరీడు చూడూ!"

"ఆయ!"

"రక్తచందనం పులుముకొని రసికరాజులాగా లేడూ?"

"సిత్తం సిత్తం!"

"వాడికి లేచినప్పట్నుంచీ ఒకటే పరుగురా!"

# శ్రీకృష్ణాష్టమి

శ్రావణ బహుళ అష్టమి - నాటి
నడిరేయి
ఈ విశ్వాని కభయమిచ్చె నొక మేటి
చేయి!
నీలి మొయిళ్ళ దట్టమైన పందిళ్ళు
చీల్చుకొంచు
నేల జారినది వెలుంగు లంటించు
క్రమ్మించు!!

వెదురు పొదల గుండెలు పాడినవి-
నెమలి గములు పురివిప్పి ఆడినవి!



తరగల తల లూపినది నది యమున
తరగనివి పొగడపూలు ప్రతివనమున!

క్రొత్త హొయలు పొందినవి
గొల్లకన్నెల చక్కందనాలు!
మేలైన చవులు చిందినవి
ఆల పాల వెన్నల చిక్కందనాలు!!

ఆనాటి శరత్తుదే బృందారణ్యమున
అనురాగసమాన రాసకేళి!
ఆనాడే ప్రకాశించె కురుక్షేత్రమున
అఖిల జగత్తమోహారి గీతాహేళి!!

— వింజమూరి


ఆంధ్రుల అభిమాన రచయిత్రి

## కావిలిపాటి విజయలక్ష్మి

## నవలలు

| | |
|---|---|
| చక్రపాణి | 11-00 |
| తృప్తి | 7-00 |
| గెలుపు | 8-00 |
| రాము | 8-50 |
| లలితాదేవి | 12-00 |
| ఈ ప్రేమ కథ ఇంతే | 12-00 |
| అరుణ కిరణాలు | 11-00 |
| మారిన మనసులు | 11-00 |
| తెరల వెనుక | 6-00 |
| సంఘర్షణ | 5-00 |
| రాగవల్లరి | 6-50 |
| వాగ్దానం | 8-00 |
| గులాబి ముళ్ళు | 8-00 |
| మనసు-మనువు | 10-00 |
| జీవనరాగంలో మధుర శృతులు | 12-00 |

మీకు కావలసిన పుస్తకాల ధర M.O. పంపండి. 25 పైసలకు వి. పి. పంపుతాము.

## క్వాలిటీ పబ్లిషర్స్,

రామమందిరంవీధి. విజయవాడ-2.




ఓ సినీ నటి పత్రికా విలేకరితో :
"నాకు శ్రీశ్రీ కార్టూన్లన్నా, బాపూ నవలలన్నా చచ్చేంత ఇష్టమంటే నమ్మండి."

"అగ్రనటి" అంటే
తక్కువ బట్ట ధరించేది.
—ఎన్. శ్రీనివాసరావు, అనిగండ్లపాడు

తన యింటికి తాళం వేసి వుండటం చూసి తన భార్య సీతమ్మ ఎక్కడికెళ్ళిందా అనుకొంటూ ప్రక్కింటి బుజ్జిని పిలిచి, "ఒరే బుజ్జిగా మీ పిన్ని ఎక్కడికెళ్ళిందిరా," అని అడిగాడు.

ఎదురింట్లో నుంచి అప్పుడే వస్తున్న సీతమ్మను చూసి బుజ్జిగాడు పాటను లంకించుకొన్నాడు. "దిక్కులు చూడకు రామయ్యా పక్కనే వున్నది సీతమ్మ." అని.

— విజయానంద్, ఆదోని

## బరువు!

స్టేషన్‌లో ఓ బిక్షగాడు సుబ్బారావుతో-
"బాబూ! నాలుగు రోజుల నుంచి తిండి లేదయ్యా. ఒక పదిపైస లిప్పించండి బాబూ!"
"పది పైసలతో ఏం తింటావ్? నీ ఆకలి తీరుతుందా?"
"ఆకలి తీరదు బాబూ, కాని ఎంత బరువు తగ్గానో చూసుకుంటానయ్యా!"

## అల్లుడు!

ఇన్‌కంటాక్స్ ఆఫీసర్ : మీ వద్దనున్న 'ఇమ్మూవబుల్ ప్రాపర్టీ' ఏమిటి?
ఖాతాదారుడు : ఆహా.... పోయిన సంక్రాంతికి వచ్చి మా ఇంట్లోనే తిష్ఠ వేసుక్కూచున్న అల్లుడు!

## చెత్త!

ఓ హోటల్‌లో—
"ఈ చెత్త నేను తినను- పిలు మీ హోటల్ మేనేజర్‌ని."
"లాభం లేదు సార్! ఆయన కూడా చెత్త తినలేడు."
— డి. మహబూబ్ భాషా, ఆదోని

"ఆయ—!"
"ఎప్పుడు పడమటింటికి పోదామా! ఎప్పుడు గుడిసెలో దూరుదామా! ఇదే యావ అనుకోరే?"
"సిత్తం సిత్తం!"
"వాడికి ఆ యావ ఉండబట్టేగదురా పొద్దుగుంకుతోంది!"
"ఆయ-!"
"ఒరేయ్! వాడు తలుచుకుంటే సరుకుని ఇంటికి రప్పించుకోలేడంటావా?"
"సిత్తం సిత్తం!"
"సన్నాసీ! రప్పించుకోలేక కాదురా! ఆ వాతావరణంలో, ఆ గుడిసెలో, ఆ చీకట్లో, ఆ గుడ్డిదీపంతో— అదిరా ఆనందం- అదిరా రసికత అంటేనూ!"
"ఆయ!"
"అదిగో ఆటువైపు చూడు చంద్రుడు."
"సిత్తం సిత్తం!"
"గుడిసె గుమ్మం ముందు సుబ్బడు లాగా లేడూ?"
"ఆయ!"
"అన్నింటికీ ఆయ ఆయ – సిత్తం సిత్తం! చవటాని! పట్టుకో పూలు- పద!"
ఇద్దరూ బయలుదేరారు.
"ఒరేయ్ సుబ్బడూ! విశాఖపట్టణం సరుకు ఎలా వుంటుందంటావ్?"
"పరవాలేదండి!"
"కాకినాడ?"
"అదీ పరవాలేదండి!"
"రాజమండ్రీ?"
"ఛెస్! దాని వూసెత్తకండి!"
"అదేమిట్రా అలా అంటావ్! కవి సార్వభౌములు మెచ్చిన చోటురా అది!"
"ఆ రోజు లేమోగానండీ యిప్పుడు మాత్రం—సీసీసీ—!"
'పోనీ గుంటూరు సంగతేమిటంటావ్?'
"అయ్యా! ఒకటే లెక్కండి! గవర్నమెంటుఆసుపత్తిరున్న యే వూళ్ళోనయినా సరే నండి! ఫరవాలేదన్నమాటే!"
"అదేమి లెక్కరోయ్!"
"అంటేనండి! అంటించుకున్న వొస్తువుల్ని అక్కడే వొదిలించేసుకో వచ్చుగదండీ!"
"అలాగంటావా? అయినా మనకి ఆ బాధ లేదులే! ఇటునుంచి అటు పోవాలేగానీ అటునుంచి ఇటు వచ్చేవి లేవుగా? ఏమంటావ్?"
"సిత్తం సిత్తం! కానీ - అన్నప్పుడూ అలాగే అనుకుంటానికీ లేదండి! ఆటిలో అనేక రకాలుగదండీ మరీ?"
"అయినా ఇప్పుడెందుకులే ఆరోగ్యాలూ రొష్టులూను - ఇకనువ్వుండు?" రసిక

## వ్యాపార ప్రకటనలు

విస్తృతంగా మారిపోతున్న ప్రపంచంలో వ్యాపార ప్రకటనలు కూడా ఒక కళగా మారి వ్యాప్తి చెందుతున్నాయి. అయితే యివి ప్రజలను వక్ర మార్గం పట్టించకూడదు కదా, పశ్చిమ జర్మనీలో ఒక ఫుడ్ స్టోర్సు వారు ఒకచిన్న తమాషా చేశారు. మంచిసిగరెట్టుమంచిభోజనంలోఒక భాగమేనని సూచిస్తూ, ప్రకటనలను జారీ చేశారు. ప్రభుత్వాధికారులు దీనిని పొగ త్రాగడం హానికరంకాదన్నట్లుగా భావించి వాటిని నిషేధించారు. ఆ కంపెనీ వారు అలాంటి వుద్దేశ్యమేమీ లేదని చెబుతూ, కోర్టులో ఆ నిషేధాన్ని సవాలుచేశారు. కోర్టువారు ఈ ప్రకటనల వలన ప్రజలలో ఏర్పడే అభిప్రాయాన్ని గుర్తించాలని నొక్కి చెప్పి ఆ ప్రకటన చట్టవిరుద్ధమని తీర్పు చెప్పారు. ఈ తీర్పు వ్యాపార రంగంలో ఒకమైలు రాయిగా భావిస్తూ ఆరోగ్యకరమైన ప్రకటనలు వెలువడగలవని పశ్చిమ జర్మనీ ప్రభుత్వం భావిస్తున్నది.

(గ్లోబల్)

రాజుగారు గుడిసెలో దూరారు.

కొత్తగా వచ్చిన కుర్ర ఎస్సయ్‌గారు మెరుపుదాడి జరిపారు. వేన్‌లో నుంచి బిలబిలా దిగుతున్న ఎర్ర టోపీలని చూసి గుమ్మంలో కూచున్న చంద్రుడు గావు కేకలు పెట్టుకుంటూ పారిపోయాడు. గుడిసెలో దూరిన కానిస్టేబులు రసికరాజుగారికి సంజాయిషీ చెప్పుకున్నాడు. కొత్త సరుకు చీర సర్దుళ్ళలో గుడ్డిదీపం కొండెక్కిపోయింది. చీకటి—చీకటి. గుడిసెలో చీకటి—గుమ్మంలో చీకటి. అంతాచీకటి. ముందు రసికరాజు, తరవాత కానిస్టేబులు యువతలకి వచ్చారు.

"ఆ ముండేదీ?" ఎస్సయ్ అడిగాడు.
"చీర కట్టుకుంటందండీ!" కానిస్టేబుల్ చీకట్లో చిన్నగా నవ్వాడు.
"చీర కావాల్సొచ్చిందా? ముండకి? లాక్కురా!" ఎస్సయ్‌గారు గద్దించారు. చెమట చిత్తడిలో చవకబారు పవుడరు గుప్పుమంది. ఆ గుమగుమలు వేన్ ఎక్కాయి.
"సార్! ఈయన్నిగూడా—?" కానిస్టేబులు నాన్చేశాడు.
"ఎక్కించు- వదలద్దు నా కొడుకుని— ఏదోటి రుద్దుదాం"

వేన్ కదిలింది. పోలీసు స్టేషనులో దిగేటప్పుడు చూశాడు రసికరాజు— తన పక్కన ఇదెవత్తో ముసలిముండ. తాను




తన జన్మదిన సందర్భాన భాగ్యలక్ష్మి మిమ్మల్ని లక్షలకు అధిపతిని చేయబోతోంది!

బంపర్ బహుమతి

రూ.10,00,000

(అన్ని సిరీసులకు చేర్చి)

మొత్తము బహుమతుల విలువ రూ 23,00,000

బహుమతుల మొత్తము: 67,686

5 సిరీసులకు చేర్చి:

| | | | |
|---|---|---|---|
| 5 | మొదటి బహుమతులు | రూ.1,00,000/- | ఒక్కొక్కటి |
| 10 | రెండవ బహుమతులు | రూ. 10,000/- | ఒక్కొక్కటి |
| 20 | మూడవ బహుమతులు | రూ. 5,000/- | ఒక్కొక్కటి |
| 150 | నాల్గవ బహుమతులు | రూ. 1,000/- | ఒక్కొక్కటి |
| 300 | ఐదవ బహుమతులు | రూ. 100/- | ఒక్కొక్కటి |
| 1,200 | ఆరవ బహుమతులు | రూ. 50/- | ఒక్కొక్కటి |
| 6,000 | ఏడవ బహుమతులు | రూ. 10/- | ఒక్కొక్కటి |
| 60,000 | ఎనిమిదవ బహుమతులు | రూ. 5/- | ఒక్కొక్కటి |

ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వము ద్వారా
బహుమతుల గ్యారంటీ చేయబడినది

త్వరపడండి! నేడే మీ టికెట్ కొనండి. టికెట్ ఖరీదు రూ. 2/-

హోల్ సెల్లింగ్ ఏజంట్లు:
ఆంధ్ర ప్రదేశ్ స్టేట్ ట్రేడింగ్ కార్పొరేషన్ లిమిటెడ్.
6.10.174. షెడ్ మైదాన్ రోడ్, హైదరాబాద్.500 004.

ఎం.వి.ఎస్.ప్రసాద రావు, I.A.S.
డైరెక్టర్ ఆఫ్ స్టేట్ లాటరీస్, మరియు
డైరెక్టర్ ఆఫ్ స్మాల్ సేవింగ్స్
ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వము.
10+1195/2/1, ఎ.సి.గార్డ్స్
హైదరాబాద్-500 004.

ASP/B/8122 TEL

"చిన్న మొత్తాల పొదుపు దేశ సౌభాగ్యానికి మదుపు"

ANDHRA PRADESH STATE LOTTERIES

ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర లాటరీలు


కులికిన కొత్త సరుకు కాదిది. మోసం జరిగిపోయింది. పో నీ లే! తెలివయిన లం.... అదయినా తప్పించుకోగలిగింది. సరిపెట్టుకున్నాడు. కానీ రేపొద్దున కోర్టులో అందరూ ఎగతాళిచేస్తారే— ఈ ముసలి ముండకోసమా నువ్వు గుడిసెలో దూరిందని. నా రసికత యేంకాను. నవ్వుల పాలయిపోవలసిందేనా. చూద్దాం!

అనుకున్నంతా అయింది. కోర్టుదద్దరిల్లిపోయింది. ఈలలు— చప్పట్లు— హ్హాహ్హాలు— అరుపులు— గోలగోల అయింది. భరించలేకపోయాడు. అసలు సరుకుని దాచేసి ఈ ముసలిముండ వేష్ ఎక్కిందన్నాడు. ఎవ్వరూ వినిపించుకోలేదు సరికదా ఇంకాస్త ఎగతాళి చేశారు. పగలబడి నవ్వేరు. విరగబడి నవ్వేరు. అహం దెబ్బతింది. జుట్టు పీక్కున్నాడు. గట్టిగా అరిచాడు. లాల్చీ చింపుకున్నాడు. ఎస్సయ్‌కేసి ఉరిమురిమి చూశాడు. పిడికిలి బిగించి బోను కమ్మీని బలంకొద్దీ కొట్టాడు. "అమ్మా-" అని మూలుగుతూ పడిపోయాడు. యాంబులెన్సూ - డాక్టర్లూ - పరీక్షలు. రసికరాజు గారికి సిల్వరూ, గోల్డూ వున్నాయని తేల్చేశారు. మతి చలించటం ఖాయం అన్నారు.

అదిగో అప్పటి నుంచీ నాయనా! ఆయన మారిపోయాడు. గుమ్మంతొక్కేవారుగానీ గుమ్మం తొక్కనిచ్చేవారు గానీ లేకపోవడంతో సన్యాసం స్వీకరించాడు. నమ్మినబంటు సుబ్బడుకూడా సన్యాసమయినా సంసారమయినా తనతోటేనని ఆయన్నే అనుసరించాడు. ఆ భవనమే ఆశ్రమం."

"అంటే! సన్యాసం స్వీకరించాక పేరు మార్చుకున్నారన్నమాటే గదండీ" సందేహాన్ని వెల్లడించాను.

"అవునవును- అదిగో అక్కడే ఈ స్నేహితుడి అవసరం వచ్చింది వారికి," అంటూ కవిరాజుగారు కదిలి— నిటారుగా కూచుని కొనసాగించారు.

"ఆయనకి సిల్వరూ, గోల్డూ రెండు రోగాలూ ఉన్నాయన్నారుగదూ! అంటే వెండీ బంగారమూ నన్నమాట. అందుకని ఆ రెండు అర్థాలూ కలిసి వచ్చేటట్టు "కలధౌత స్వామి" అని నామకరణం చేశాను. ఎలా వుంది?"

"అయితే ఇంతకీ- కల్దవుతా సెంటర్ అనేది తద్భవరూపం అన్నమాటా!" సాలోచనగా అన్నాను.

"అంతే అంతే! వెళ్ళిరా నాయనా!" అంటూనే కవిరాజుగారు లోపలికి వెళ్ళి తలుపులు వేసేసుకున్నారు.